RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 50 పేజీలు - 04 వెల - 04/- ఆదివారం 24 నవంబర్ 2024

# ఎన్ డి ఏ ఇండియా చెరొకటి



- రెండు రాష్ట్రాల్లోనూ అధికారం యధాతథం
- మహారాష్ట్రలో మహాయతి కూటమిదే అధికారం
- జార్ఖండ్‌లో మళ్లీ సత్తా చాటిని హేమంత్ సోరెన్
- జార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు

2లో



జార్ఖండ్ (81/ 81)

| పార్టీ | ఆధిక్యం | గెలుపు |
|---|---|---|
| జేఎంఎం+ | 52 | 0 |
| బీజేపీ+ | 28 | 0 |
| ఇతరులు | 1 | 0 |

మహారాష్ట్ర (288/ 288)

| పార్టీ | ఆధిక్యం | గెలుపు |
|---|---|---|
| మహాయుతి | 119 | 26 |
| ఎంవీఏ | 54 | 06 |
| ఎంఎన్ఎస్ | 0 | 0 |
| ఇతరులు | 12 | 0 |

# గిరిశిఖర గ్రామాల్లో వైద్య సదుపాయాల పై ముందడుగు

## గ్రామాల్లోనే ఆసుపత్రులు ఏర్పాటు నిర్ణయం



అమరావతి, నవంబర్ 23ఆంధ్ర ప్రగతి : రాష్ట్రవ్యాప్తంగా ఏజెన్సీలోని గిరిశిఖర ప్రాంతాల్లో నివాసముంటున్న గిరిజనుల సమస్యల పై ఏపి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. దశాబ్దాలుగా కనీస మౌలిక సదుపాయాలైన విద్య, వైద్యం, త్రాగునీరు సదుపాయాలు లేక నానా అవస్థలు పడుతూ జీవనం సాగిస్తూ వస్తున్న గిరిజనుల సమస్యలకు చెక్ పెట్టేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. **మిగతాది 2లో...**

# నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం కొనసాగుతోంది

- మహారాష్ట్రలో కూటమి చారిత్రక విజయం సాధించింది: చంద్రబాబు
- తిరుగులేని విజయం దిశగా మహాయుతి కూటమి
- మోదీ నాయకత్వంపై ప్రజల్లో నమ్మకానికి ఇది నిదర్శనమన్న చంద్రబాబు



అమరావతి, నవంబర్ 23ఆంధ్ర ప్రగతి : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో బీజేపీ, శివసేన (షిండే), ఎన్సీపీ (అజిత్ పవార్) పార్టీలతో కూడిన మహాయుతి కూటమి (ఎన్డీయే) ప్రభంజనం సృష్టించింది. మహారాష్ట్ర అసెంబ్లీలో 288 స్థానాలు ఉండగా... మహాయుతి కూటమి 222 స్థానాల్లో ముందంజలో ఉంది. విపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి 53 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మిగిలిన స్థానాల్లో ఇతరుల ఆధిక్యం కొనసాగుతోంది. ఈ క్రమంలో, మహారాష్ట్ర ఎన్నికలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. మహారాష్ట్రలో చారిత్రక విజయం సాధించిన మహాయుతి కూటమికి శుభాకాంక్షలు అంటూ ట్వీట్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం కొనసాగుతోందని చెప్పడానికి ఈ విజయమే నిదర్శనమని పేర్కొన్నారు. వ్యూహాత్మక దార్శనికత, గుణాత్మక మార్పు దిశగా ప్రభుత్వ విధానాలు, ప్రజల పట్ల ప్రేమాభిమానాలతో వికసిత్ భారత్ కు బాటలు పరుస్తున్న మోదీని ప్రజలు మరోసారి విశ్వసించారని చంద్రబాబు వివరించారు.

# అనంతపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

- ఏడుగురి మృతి ● ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు
- ఇద్దరు ఘటన స్థలంలోనే దుర్మరణం
- మరో ఐదుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
- మృతులంతా ఒకే గ్రామానికి చెందినవారు



# వైసీపీకి షాకిచ్చిన ఎమ్మెల్సీ వెంకటరమణ



పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి వెంకటరమణ రాజీనామా
రాజీనామా లేఖను మండలి ఛైర్మన్ కు పంపిన వెంకటరమణ
ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన పలువురు నేతలు

2లో

# పెన్షన్ దారుడు మరణిస్తే భార్యకు నెల రోజుల్లోనే పెన్షన్

## పెన్షన్ దారులకు తీపికబురు చెప్పిన ఏపీ ప్రభుత్వం

2లో

# పవన్ కళ్యాణ్ అడుగుపెట్టిన ప్రతీ చోట విజయమే

మహారాష్ట్రలో పవన్ కళ్యాణ్ ప్రచారం..



అమరావతి, నవంబర్ 23ఆంధ్ర ప్రగతి : మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘన విజయంతో కూటమి పార్టీ నేతలు సంతోషంలో మునిగిపోయారు. ఇప్పటికే వెలువడిన ఫలితాల్లో అద్భుత ఫలితాలతో అధికార పీఠాన్ని అందుకోవడం ఖరారైంది. ఈ తరుణంలోనే జనసైనికులు సైతం పండుగ చేసుకుంటున్నారు. ఎందుకంటే.. మహారాష్ట్రలో పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన అన్ని చోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. దాంతో.. పవన్ ఎంటర్ అయితే.. విన్నింగ్ మారిపోతుంది అంటూ పంచ్ డైలాగులు పేర్చుతూ.. సంబరపడిపోతున్నారు. తెలంగాణాతో సుదీర్ఘ సరిహద్దు పంచుకునే మహారాష్ట్రలో తెలుగు వారి ప్రభావం ఎక్కువగానే ఉంటాయి. బోర్డర్ నియోజకవర్గాల్లో తెలుగు ప్రజలు.. అక్కడి విజయాన్ని ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నారు. ఈ కారణంగానే.. పవన్ సాయాన్ని కోరారు.. కూటమి పార్టీలు. దాంతో.. రంగంలోకి దిగిన పవన్.. మహారాష్ట్రలో విస్తృతంగా ప్రచారం చేశారు. బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించి.. ఓట్లు అభ్యర్థించారు. **మిగతాది 2లో...**

# ఆర్థిక కమిటీల ఎన్నిక ..

- అసెంబ్లీ ఫైనాన్షియల్ కమిటీ సభ్యుల ఎన్నిక
- ఎన్నికను బహిష్కరించిన వైసీపీ
- ఎన్నికైన సభ్యుల పేర్లను శాసనసభలో ప్రకటించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



అమరావతి, నవంబర్ 23ఆంధ్ర ప్రగతి : ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఫైనాన్షియల్ కమిటీల్లో భాగంగా శాసనసభ ప్రజాపద్దుల కమిటీ (పబ్లిక్ అకౌంట్స్ కమిటీ), శాసనసభ అంచనాల కమిటీ (ఎస్టిమేట్స్ కమిటీ) మరియు ప్రభుత్వ సంస్థల కమిటీ (పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ) లకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను శాసన సభ నుండి సభ్యులను ఎన్నుకున్నారు. **మిగతాది 2లో...**

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఎన్‌డిఏ ఇండియా చెరొకటి

న్యూఢిల్లీ,నవంబర్ 23ఆంధ్ర ప్రగతి :

మహారాష్ట్ర, ఝార్ఖండ్ శాసనసభల ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి అఖండ విజయం సాధించింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి కనీస పోటీ ఇవ్వలేకపోయింది. అటు ఝార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా జేఎంఎం కూటమి జోరు ప్రదర్శించింది. ఈ క్రమంలో ఈ రెండు పార్టీలు మరోమారు ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఖాయమైంది.

మహారాష్ట్రలోని నాగ్‌పూర్ సౌత్ వెస్ట్‌లో భాజపా అభ్యర్థి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆధిక్యంలో ఉన్నారు. బారామతిలో ఎన్సీపీ అభ్యర్థి అజిత్ పవార్ ముందంజలో కొనసాగుతున్నారు. వర్లీలో శివసేన (యూబీటీ) అభ్యర్థి ఆదిత్య ఠాక్రే ఆధిక్యంలో ఉన్నారు. కోప్రిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ముందంజలో కొనసాగుతున్నారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల సరళి ప్రకారం.. మహారాష్ట్రలో మహాయుతి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను దక్కించుకుని భారీ మెజార్టీ దిశగా సాగుతోంది. ప్రస్తుతం ఈ కూటమి 153 స్థానాల్లో గెలిచి, మరో 75 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 30 స్థానాల్లో విజయం సాధించి, 24 స్థానాల్లో ముందంజలో ఉంది. మహారాష్ట్రలో మొత్తం 288 శాసనసభ స్థానాలుండగా.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 145 ఎమ్మెల్యేలు అవసరం. ఝార్ఖండ్‌లో జేఎంఎం కూటమి 32 స్థానాల్లో విజయం సాధించి మరో 24 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు భాజపా నేతృత్వంలోని కూటమి 16 స్థానాల్లో గెలిచి, 8 స్థానాల్లో ముందంజలో ఉంది. ఈ రాష్ట్రంలో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలుండగా.. మ్యాజిక్ ఫిగర్ 41.బర్హైత్‌లో ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. గండేలో ఆయన భార్య కల్పనా సోరెన్ ముందంజలో ఉన్నారు. జార్ఖండ్ ఎన్నికల తుది ఫలితాలు రాత్రికి తర్వాత వెల్లడి కానున్నాయి. అయితే ఎన్నికల కమిషన్ ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో భారత కూటమి మెజారిటీ సాధిస్తుందని తెలుస్తోంది. ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ ప్రభుత్వం ఏర్పాటు కానుంది. తాజా సమాచారం ప్రకారం జార్ఖండ్‌లో ఇండియా అలయన్స్ 50 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఎన్డీయే 29 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మిగిలిన 2 స్థానాల్లో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇప్పుడు పరిస్థితి చూస్తే ఈసారి కూడా జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. జార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు ఓట్ల లెక్కింపు జరుగుతోంది. తొలుత పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించి, కొంత సమయం తర్వాత ఈవీఎం యంత్రాల ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టారు. మొదటి పోకడలు ఇప్పుడే ఉద్భవించడం ప్రారంభించాయి. క్రమంగా ఫలితాలపై స్పష్టత వస్తుంది. జార్ఖండ్‌లో 13 నుంచి 27 రౌండ్ల వరకు ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈసారి ఇద్దరు ముఖ్యమంత్రులు, మాజీ ఉపముఖ్యమంత్రులు ఎన్నికల పోరులో ఉన్నారు. ఒకవైపు భారత కూటమి, మరోవైపు ఎన్డీయే ఉంది. జార్ఖండ్‌లో 24 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయానికి బ్రేక్‌పడింది. హేమంత్ సోరెన్ ట్రెండ్స్‌లో పునరాగమనం చేస్తున్నాడు. నిజానికి 24 ఏళ్ల జార్ఖండ్ చరిత్రలో ఏ పార్టీ కూడా వరుసగా రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఎప్పుడూ జరగలేదు. అయితే ఈసారి మాత్రం ఆ ట్రెండ్ మారే విధంగా అనిపిస్తోంది. కాగా ఎన్డీయే తరఫున బీజేపీ 81 స్థానాలకు గాను 68 స్థానాల్లో, ఏజేఎస్‌యూ 10 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టాయి. జేడీయూకు రెండు సీట్లు, చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన ఎల్‌జేపీ-రామ్‌విలాస్‌కు ఒక సీటు ఇచ్చారు. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసి 79 మంది అభ్యర్థులను నిలబెట్టగా, ఒఏ÷ూజ 53 మంది అభ్యర్థులను ప్రకటించింది.

# ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కు బస్సు సౌకర్యం





ఆంధ్ర ప్రగతి కర్నూలు నవంబర్ 23: కర్నూలు కొత్త బస్టాండు నుండి ఓర్వకల్లు ఏర్పోర్ట్ కు ప్రతిరోజు పల్లె వెలుగు బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు కర్నూలు డిపో మేనేజర్ సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు బస్టాండ్ నుండి ఎయిర్పోర్ట్ కు చార్జీ ఒక్కొక్కరికి 30 రూపాయలు ఉంటుందని, కర్నూలు కొత్త బస్టాండ్ నుండి ఉదయం 8:45 నిమిషాలకు బయలుదేరి 9 గంటల 30 నిమిషాలకు ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ చేరుకుంటుందని, మధ్యాహ్నం 12 గంటలకు ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ నుండి బయలుదేరి 12 గంటల 45 నిమిషాలకు కర్నూలు కొత్త బస్టాండ్ చేరుకుంటుందని, అదేవిధంగా మధ్యాహ్నం ఒంటిగంట 15 నిమిషాలకు కర్నూలు కొత్త బస్టాండ్ నుండి బయలుదేరి రెండు గంటలకు ఓర్వకల్లు ఏర్పోర్ట్ చేరుకుంటుందని, అలాగే సాయంత్రం నాలుగు గంటలకు ఓర్వకల్లు ఏర్పోర్ట్ నుండి బయలుదేరి నాలుగు గంటల 45 నిమిషాలకు కర్నూలు కొత్త బస్టాండ్ చేరుకుంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని ఆమె కోరారు.d

# వైసీపీకి షాకిచ్చిన ఎమ్మెల్సీ వెంకటరమణ

## పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి వెంకటరమణ రాజీనామా

అమరావతి, నవంబర్ 23ఆంధ్ర ప్రగతి :

వైసీపీకి మరో భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. ఎమ్మెల్సీ పదవికి కూడా ఆయన రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను శాసనమండలి ఛైర్మన్ కు పంపించారు. ఆయన కూటమి పార్టీల్లోకి వెళ్లే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. భవిష్యత్ కార్యాచరణపై తన అనుచరులతో ఆయన చర్చిస్తున్నట్టు సమాచారం. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఇప్పటికే వైసీపీకి పలువురు రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు రాజీనామాలు చేశారు. తాజాగా వెంకటరమణ రాజీనామాతో ఆ పార్టీ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. మరికొందరు నేతలు కూడా వైసీపీకి రాజీనామా చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారని సమాచారం. ఇదే జరిగితే వైసీపీ పరిస్థితి మరింత ఘోరంగా తయారయ్యే అవకాశం ఉంది.

# పవన్ కళ్యాణ్ అడుగుపెట్టిన ప్రతీ చోట విజయమే

(మొదటి పేజి తరువాయి)

అక్కడ పవన్ ప్రసంగాలకు సైతం మంచి స్పందన వచ్చింది. అప్పటి ఎఫెక్ట్.. ఇప్పటి ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన అన్నిచోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధించడంతో.. అంతా పవన్ మ్యానియా అంటూ సంబరపడిపోతున్నారు.. డిప్యూటీ సీఎం అభిమానులు.కూటమి తరపున పుణే, బల్లార్ పూర్, షోలాపూర్, డెత్లూర్, లాతూర్‌లలో పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ స్థానాల్లో కూటమి తరపున పోటీ చేసిన అభ్యర్థులైన.. కాంబ్లె సునీల్ ధ్యాన్ దేవ్(పుణే), ముంగంటివార్ సుధీర్ సచ్చిదానంద్ (బల్లార్ పూర్), దేశ్‌ముఖ్ సుభాష్ సురేశ్‌చంద్ర (షోలాపూర్), అంతపుర్కర్ జితేష్ రాయ్ సాహెబ్(డెత్లూర్), రమేష్ కాశీరామ్ కరద్ (లాతూర్) లు విజయం సాధించారు. దీంతో పవన్ కల్యాణ్ ప్రచారం వల్ల మేలు జరిగిందని బీజేపీ కూటమి అభ్యర్థులు మాట్లాడుకుంటున్నారు. రాజకీయాలు అందరూ చేస్తారు.. కానీ సరైన వ్యూహాలు కొందరే అనుసరిస్తారు. అలాంటి వ్యూహాన్నే తన వెంట తీసుకెళ్లిన పవన్ కళ్యాణ్.. మహారాష్ట్రలో ఆకట్టుకునే ప్రసంగాలు చేశారు. మహారాష్ట్ర ఆరాధ్య దైవమైన శివాజీ మహారాజ్ ను గుర్తు చేస్తూ.. ఓట్లను ఆకర్షించడంలోనూ ముందువరుసలో నిలుచున్నారు. బాలా సాహెబ్ ఠాక్రే ప్రసంగాలను, ఆయన ఆలోచనలను ప్రస్తావిస్తూ మాట్లాడిన పవన్ కళ్యాణ్.. ప్రత్యర్థి ఉద్ధవ్ ఠాక్రే వర్గం అభ్యర్థుల ఓట్లు చీల్చడంలో మంచి వ్యూహాన్ని అనుసరించారు. ఇలా.. అనేక రకాలుగా మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి విజయానికి జనసేనాని పవన్ కళ్యాణ్ మంచి తోడ్పాటు అందించారు.

# అసెంబ్లీలో ఆర్థిక కమిటీల ఎన్నిక ..

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ సంప్రదాయకంగా ప్రతిపక్ష పార్టీకి పీఏసీ చైర్మన్ పదవి అప్పగిస్తారన్న భావనతో వైసీపీ సీనియర్ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తొలుత నామినేషన్ దాఖలు చేశారు. అయితే శాసనసభలో వైసీపీ ప్రతిపక్ష హోదా లేకపోవడంతో సభ్యుల గెలుపుకు అవసరమైన బలం లేకపోవడంతో కూటమి ఎమ్మెల్యేలు పోటీకి బరిలో దిగారు.కమిటీల్లో సభ్యుడుగా ఎన్నిక అవ్వాలంటే 20 ఓట్లు రావాలి. కానీ వైసీపీకి శాసనసభలో 11 మంది మాత్రమే ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ నేపథ్యంలో నామినేషన్ దాఖలు చేసినప్పటికీ ఓటింగ్‌కు వైసీపీ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. కాగా, ఓట్ల లెక్కింపు కార్యక్రమం పూర్తయిన తర్వాత కమిటీల వారీగా ఎన్నికైన సభ్యుల పేర్లను శాసనసభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ప్రజా పద్దుల కమిటీ సభ్యులుగా ఆనంద బాబు నక్కా, ఆరిమిల్లి రాధాకృష్ణ, అశోక్ రెడ్డి ముతుముల, బూర్ల రామాంజనేయులు, బి. జయనాగేశ్వర్ రెడ్డి, కొల్లా లలిత కుమారి, శ్రీ రాజగోపాల్ శ్రీరామ్, శ్రీ రామాంజనేయులు పులపర్తి, విష్ణుకుమార్ రాజు పెన్మెత్స ఎంపికైనట్లు ప్రకటించారు. అంచనాల కమిటీ సభ్యులుగా అఖిల ప్రియ భూమా, బండారు సత్యానంద రావు, జయకృష్ణ నిమ్మక, జోగేశ్వరరావు వేగుళ్ల, కందుల నారాయణరెడ్డి, మద్దిపాటి వెంకటరాజు, పార్థసారథి వాల్మీకి, పసిం సునీల్ కుమార్, ఏలూరి సాంబశివరావు ఎంపికైనట్లు ప్రకటించారు.ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ సభ్యులుగా అయితా బత్తుల ఆనందరావు, ఈశ్వర్ రావు నడికుడిటి, గిడ్డి సత్యనారాయణ, గౌతు శిరీష, కూన రవికుమార్, కుమార్ రాజా వర్ల, ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబీ నాయన), తెనాలి శ్రావణ్ కుమార్, వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఎంపికైనట్లు ప్రకటించారు.

# పెన్షన్ దారుడు మరణిస్తే భార్యకు నెల రోజుల్లోనే పెన్షన్

## పెన్షన్ దారులకు తీపికబురు చెప్పిన ఏపీ ప్రభుత్వం

అమరావతి, నవంబర్ 23ఆంధ్ర ప్రగతి :

పెన్షన్‌దారుడు మరణిస్తే భార్యకు వెంటనే వితంతు పెన్షన్ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెన్షన్‌దారుడు నవంబర్ 1 తరువాత మరణిస్తే మరణ ధ్రువీకరణ పత్రాన్ని పింఛనుదారుడి భార్య నవంబర్ 15 లోపు గ్రామ, వార్డు సచివాలయాలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు అందచేస్తే, ఆమోదం పొందిన తరువాత డిసెంబర్ 1 నుంచి వితంతు పెన్షన్ మంజూరు చేస్తారు. ఒకవేళ నవంబర్ 15 తరువాత అందజేస్తే, 2025 జనవరి 1న నుంచి వితంతు పెన్షన్ మంజూరు చేస్తారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి జి. వీరపాండియన్ ఉత్తర్వులు విడుదల చేశారు.జీవిత భాగస్వామి పెన్షన్ మంజూరు కోసం ప్రామాణిక ఆపరేటింగ్ విధానం (ఎస్‌వోపీ) ఇచ్చారు. కుటుంబ పోషణ కోసం ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఇప్పటికే ఉన్న పెన్షనర్ మరణిస్తే, జీవిత భాగస్వామి పెన్షన్ (వితంతువు) మంజూరు చేస్తారు.

1. పెన్షనర్ మరణం నవంబర్ 1, లేదా తరువాత సంభవించింది, జీవిత భాగస్వామి పెన్షన్ డిసెంబర్ 1 నుండి ప్రాసెస్ చేయబడుతుంది.
2. ప్రతి నెలా పెన్షన్‌ల పంపిణీ పూర్తయిన తర్వాత, చెల్లించని పెన్షనర్‌ల రిమార్క్స్ క్యాప్చర్ ప్రొవిజన్ మొబైల్ యాప్‌లో డిస్బర్స్‌మెంట్ ఫంక్షనరీ ద్వారా క్యాప్చర్ చేయడానికి ప్రారంభించబడుతుంది.
3. పెన్షనర్ కోసం డెత్ రిమార్క్ క్యాప్చర్ చేసేటప్పుడు, జీవిత భాగస్వామి వివరాలు, జీవిత భాగస్వామి ఆధార్ నంబర్, ఫోన్ నంబర్ వంటివి తీసుకుంటారు.
4. పెన్షన్ డిస్బర్స్‌మెంట్ ఫంక్షనరీ ద్వారా మరణించిన పింఛనుదారు వివరాలు నిర్ధారణ కోసం పంచాయితీ సెక్రటరీ/ వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీకి పంపుతారు.
5. వెల్ఫేర్ -ఎడ్యుకేషన్ అసిస్టెంట్/ వార్డ్ వెల్ఫేర్ - డెవలప్‌మెంట్ సెక్రటరీ మరణ ధృవీకరణ పత్రాన్ని అప్‌లోడ్ చేయాలి. జీవిత భాగస్వామి సాధారణ అర్హత ప్రమాణాలతో ధృవీకరించాలి.
6. పెన్షన్ స్వీకరించిన తర్వాత మరణించిన సందర్భంలో పెన్షన్స్ పోర్టల్‌లోని వెల్ఫేర్ - ఎడ్యుకేషన్ అసిస్టెంట్/ వార్డ్ వెల్ఫేర్ - డెవలప్‌మెంట్ సెక్రటరీ లాగిన్‌లో పెన్షనర్ డెత్ సర్టిఫికేట్, జీవిత భాగస్వామి ఆధార్ నంబర్ వంటి అప్‌లోడ్ చేయాలి. అప్పుడు అవసరమైన పత్రాలతో పాటు జీవిత భాగస్వామి పెన్షన్‌ను కూడా ప్రాసెస్ చేస్తారు.
7. అర్హత గల దరఖాస్తులు పెన్షన్ మంజూరు కోసం ఎంపీడీవో/ మున్సిపల్ కమిషనర్‌లకు పంపుతారు.
8. ఎంపీడీవో/మున్సిపల్ కమీషనర్లు అర్హత ప్రకారం మంజూరు చేయొచ్చు. తిరస్కరించవచ్చు.
9. వ్యక్తిగత మంజూరు ప్రక్రియలు వెల్ఫేర్ - ఎడ్యుకేషన్ అసిస్టెంట్/ వార్డ్ వెల్ఫేర్ - డెవలప్‌మెంట్ సెక్రటరీ లాగిన్‌లో చేస్తారు.
10. అనర్హమైన కేసుల కోసం ఎండార్స్‌మెంట్ రూపొందించారు. దరఖాస్తుదారునికి దానిని అందజేస్తారు.
11. జీవిత భాగస్వామి (వితంతువు) పెన్షన్ ప్రతి నెల 15వ తేదీలోపు మంజూరు చేయబడుతుంది. తదుపరి నెలలో సెర్ప్ సీఈవో ద్వారా పెన్షన్ విడుదల అవుతుంది.
12. దీనికోసం ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లలందరూ భార్య పెన్షనపై ప్రతినెల తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
13. భార్య పెన్షన్ కోసం పంచాయితీ సెక్రటరీ/ వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, వెల్ఫేర్ - ఎడ్యుకేషన్ అసిస్టెంట్/ వార్డ్ వెల్ఫేర్ - డెవలప్‌మెంట్ సెక్రటరీలందరూ ఎస్‌వోపీను అమలు చేయాలి.
14. డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్లు ప్రక్రియను పర్యవేక్షించి, జిల్లా కలెక్టర్లకు రిపోర్టును సమర్పించాలి.
15. జిల్లా కలెక్టర్లు ఎటువంటి ఆలస్యం చేయకుండా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# అనంతపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

అనంతపురం,నవంబర్ 23ఆంధ్ర ప్రగతి :

: అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం తలగాసిపల్లె గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వ్యవసాయ కూలీలతో వెళు_న్న ఆటోను ఏపీఎస్ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదస్థలిలోనే ఇద్దరు మృతి చెందగా, మార్గమధ్యలో మరో ఇద్దరు మృతి చెందారు. కుట్లూరు మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన 12 మంది వ్యవసాయ కూలీలు ఆటోలో గార్లదిన్నె పని కోసం వెళ్లారు. పని ముగించుకుని తిరిగి వారి స్వగ్రామానికి ఆటోలో వెళ్తుండగా ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రాంజమనమ్మ, బాల గద్దయ్య, డి.నాగమ్మ, నాగమ్మ ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన కూలీలను అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనాస్థలిని ఎస్పీ, డీఎస్పీ పరిశీలించారు. ఆర్టీసీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు...ఈ ప్రమాదంపై కేసు నమోదు చేశారు.

కాగా అనంతపురం జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ఐదు నెలల చిన్నారితో సహా తల్లిదండ్రులు ఆత్మహత్య చేసుకున్నారు. అప్పుల భారమే ఆ కుటుంబం ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైందని భావిస్తున్నారు. దుర్వాసన రావడంతో స్థానికులు గుర్తించారు. ఈ విషాద ఘటన అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రంలోని పాత పోలీసు స్టేషన్ మెయిన్ సంత బజార్ వద్ద ఉన్న పెద్దమ్మ స్వామి గుడి వద్ద గురువారం వెలుగు చూసింది. అక్కడ కృష్ణకిశోర్ (45), శిరీష (35) నివాసిస్తున్నారు. వీరికి ఐదు నెలల కుమార్తె ఉన్నారు. నార్పల గూగూడు రోడ్డులో కృష్ణ కిశోర్ మెడికల్ స్టోర్‌ను నిర్వహిస్తున్నారు. షాప్ నిర్వహణ కోసం అప్పులు చేసినట్లు తెలిసింది. షాపు నుంచి వచ్చే ఆదాయం అంతంతమాత్రమే. దీంతో ఆదాయం లేకపోవడంతో అప్పులు తీరే దారి లేకపోయింది. దీంతో భార్యాభర్తలు మదనపడుతూ ఉన్నారు. ఆత్మహత్య శరణ్యమని భావించి నాలుగు రోజుల క్రితం భార్యాభర్తలిద్దరూ తమ ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గత నాలుగు రోజుల నుంచి కృష్ణ కిశోర్ ఇంటి తలుపులు మూసి ఉండడం, మృతదేహాల కుళ్లిపోయి ఇంటి నుంచి దుర్వాసన వస్తుండడంతో స్థానికులు అనుమానంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఇంటి తలుపులు బద్దలు కొట్టి చూస్తే భార్యాభర్తలిద్దరూ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కనిపించారు. ఐదు నెలల కుమార్తె ఊయ్యాలలో విగత జీవిగా పడి ఉంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే వీరు ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. వేలాడుతున్న మృతదేహాలను పోలీసులు దింపారు. పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కౌలుట్లయ్య, ఎస్ఐ సాగర్ తెలిపారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరు అయ్యారు.

# గిరిశిఖర గ్రామాల్లో వైద్య సదుపాయాల పై ముందడుగు

## గ్రామాల్లోనే ఆసుపత్రులు ఏర్పాటు నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

అందులో ప్రధానంగా వైద్య సదుపాయాల పై ముందడుగు వేసింది. ఇప్పటివరకు గిరిశిఖర గ్రామాల్లో ఏ చిన్నపాటి అనారోగ్య సమస్య తలెత్తినా వైద్యసేవలకు డోలి మోతలు తప్పేవి కావు. వైద్య సేవల కోసం కిలోమీటర్ల కొద్దీ డోలిమోతతో కొండపై నుండి కిందకు దిగి మైదాన ప్రాంతంలో ఉన్న ఆసుపత్రికి తరలించాల్సిన పరిస్థితి. ఇక గర్భిణీ మహిళల పరిస్థితి మరింత దయనీయం. పురిటి నొప్పులతోనే కుటుంబసభ్యుల సహకారంతో డోలిమోతలతో గంటల తరబడి ప్రయాణించి ఆసుపత్రికి చేర్చాల్సిన హృదయ విధార ఘటనలు నిత్యం కనిపిస్తుంటాయి. అనేకమంది గర్భిణీ మహిళలు, వృద్ధులు అనారోగ్యంతో గిరి శిఖర ప్రాంతం నుండి మైదాన ప్రాంతకు డోలిలో ప్రయాణించే క్రమంలోనే సకాలంలో వైద్యం అందక ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం గిరిజనులు ఎదుర్కొంటున్న ఈ కష్టాల పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు.గిరిశిఖర గ్రామం నుండి మైదాన ప్రాంతానికి రోడ్డు మార్గం లేని గ్రామాల్లోనే ఈ పరిస్థితి కనిపిస్తుంటుంది. గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించేందుకు రోడ్డు వేయాలంటే అటవీ ప్రాంతం కావడంతో పర్యావరణ అనుమతులు అడ్డంకిగా మారేవి. దీంతో రహదారి సౌకర్యం ఏర్పాటుకు ప్రభుత్వానికి సాధ్యం కావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో నేరుగా గిరిశిఖర గ్రామాల్లోనే ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. అందులో భాగంగా ఒక కంటైనర్ ను గ్రామంలోనే ఏర్పాటు చేసి ఆ కంటైనర్ లోనే డాక్టర్స్ తో పాటు మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచనున్నారు. ఈ ఆసుపత్రిలోనే వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్స, శస్త్ర చికిత్సలు సైతం చేసేలా ఏర్పాటు చేశారు. కంటైనర్ కూడా అధునాతన బిల్డింగ్ ను తలదన్నేలా అన్ని హంగులతో ఏర్పాటు చేశారు. ఈ కంటైనర్ ఆస్పత్రి డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ ను తలపిస్తుంది. డాక్టర్ గది, సిబ్బంది గదితో పాటు నాలుగు బెడ్స్ కూడా ఉన్నాయి. దీంతో పాటు రోగుల సౌకర్యం కోసం టివి, ఒక బాల్కనీ కూడా ఉంది. ఈ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేసేందుకు అధునాతన సామగ్రిని కూడా అందుబాటులో ఉంచారు. ఈ ఆసుపత్రి ఏర్పాటుతో గిరి శిఖర గ్రామాల్లో గిరిజనులకు ఏ చిన్నపాటి ఆరోగ్య సమస్య తలెత్తినా క్షణాల్లో చికిత్స అందించే వాతావరణం నెలకొంది. ఇందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సొంత నియోజకవర్గంలోని సాలూరు మండలం కరడవలస గిరిశిఖర గ్రామంలో ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. ఇప్పటికే అన్ని అధునాతన పరికరాలతో ఏర్పాటు చేసిన ఈ కంటైనర్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. ఈ కంటైనర్ ఆసుపత్రికి గిరి ఆరోగ్య కేంద్రం అని నామకరణం చేశారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన కంటైనర్ ఆసుపత్రితో గిరిశిఖర గ్రామంలోని గిరిజన కష్టాలు తొలగాయనే చెప్పవచ్చు. కిలోమీటర్ల దూరం డోలితో వెళ్తున్న గిరిజనులకు ఇక పై అలాంటి పరిస్థితులు ఉండవనే చెప్పాలి. గిరి ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో లేని వైద్య సేవల కోసం రోగులను మైదాన ప్రాంతాలకు త్వరితగతిన తరలించేందుకు ఫీడర్ అంబులెన్స్ సైతం అందుబాటులోకి తెచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో గిరిశిఖర గ్రామాల్లో మరణాలు సంభవించకూడదనే ప్రధాన లక్ష్యంతో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కంటైనర్ హస్పటల్ ప్రతిపాదనలతో గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మెగా పేరెంట్ టీచర్స్ సమావేశానికి ప్రణాళిక సిద్ధం చేసుకోండి

**-పూర్వపు విద్యార్థులను ఆహ్వానించి వారి సహకారం తీసుకోండి.**

**-ఆహ్వానితులకు మంచి శుభదిన్ భోజనం ఏర్పాటు చేయండి.**

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 23: డిసెంబర్ 7వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాన్ని నిర్వహించేందుకు చక్కటి ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంఈఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ యాక్షన్ ప్లాన్ పై దిశా నిర్దేశం చేశారు. డీఈఓ జనార్దన్ రెడ్డి, సమగ్ర శిక్షణ అభియాన్ అధికారి లలిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి షెడ్యూల్ విడుదల చేసిందని ఈ మేరకు అన్ని పాఠశాలలలో మెగా పేరెంట్స్ సమావేశం నిర్వహించేందుకు చక్కటి ప్రణాళిక రూపొందించుకోవాలని ఎంఈఓలు, హెడ్మాస్టర్ లను ఆదేశించారు. ఫ్లెక్సీ పై ఎలాంటి ఫోటోలు లేకుండా కేవలం పిల్లల బంగారు భవిష్యత్తు కోసం... బడివైపు ఒక అడుగు అనే నినాదంతో తయారుచేసి వేదికపై ప్రదర్శించాలన్నారు. అతిథులను వేదికపైకి ఆహ్వానించి బొకేలు ఇవ్వకుండా కేవలం రెండు లేదా మూడు పుష్పాలను మాత్రమే అందించి స్వాగతం పలకలన్నారు. ఇందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు ప్రతి పేరెంట్ కు అందజేయడంతో పాటు ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వపు విద్యార్థులకు కచ్చితంగా చేరేలా చర్యలు తీసుకోవాలని ఎంఈఓలు, పాఠశాల ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల గదులతోపాటు పరిసర ప్రాంతాలలో 100 శాతం పారిశుద్ధ చర్యలు ముమ్మరంగా చేపట్టి స్థానికంగా లభ్యమయ్యే పుష్పాలతో పాఠశాలను సుందరీకరించాలన్నారు. నిర్వహణకు అవసరమయ్యే బడ్జెట్ ను ప్రభుత్వం కేటాయించిందని అనవసరపు ఖర్చు చేయకుండా సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. తరగతి గదులలోని బోర్డులపై చక్కటి కొటేషన్లు విద్యార్థులచే వ్రాయించాలన్నారు. వేదికపై రాజకీయ ఉపన్యాసాలు లేకుండా పిల్లలు ఎలా చదువుతున్నారు. తోటి విద్యార్థులతో ఎలా ఉంటున్నారు, చెడు వ్యసనాలు ఉంటే బహిర్గతం చేసి పిల్లల భవిష్యత్తుకు ఉపయోగపడే ఉపన్యాసాంశాలు మాత్రమే ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో వార్షిక పాఠ్యప్రణాళికతో పాటు పోటీ పరీక్షలకు అవసరమయ్యే అదనపు ప్రణాళికపై కూడా చర్చా గోష్ఠులు జరపాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయుల మధ్య సంబంధ బాంధవ్యాలు ఉండాలన్నారు. సమావేశాలకు హాజరైన తల్లిదండ్రులకు, ఆహ్వానితులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనంతోపాటు అదనపు ఆహార పదార్థాలను జోడించి శుభదిన్ భోజనం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేటాయించిన బడ్జెట్ కు అదనంగా పూర్వ విద్యార్థులు, దాతల సహకారం తీసుకొని పేరెంట్ కమిటీ మీటింగ్ ను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం ఇన్విటేషన్, రిసెప్షన్ కమిటీ, బడ్జెట్ కొనుగోలు, పాఠశాల సుందరీకరణ, పర్యావరణ భద్రత, విద్యార్థి పురోగతి నివేదికలు, స్టేజ్ ఆడియో విజువల్స్ సెటప్, సీటింగ్ అమరిక, ఫుడ్ అండ్ వాటర్, క్రమశిక్షణ అండ్ పార్కింగ్, మీడియా కవరేజ్ తదితర కమిటీలను ఏర్పాటు చేసి పగడ్బందీ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## జిల్లాలోని 143 మంది సివిల్ పోలీసులకు స్థానచలనం

### -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23: నంద్యాల జిల్లాలో పోలీస్ శాఖలో సాధారణ బదిలీలలో భాగంగా ఒకే పోలీస్ స్టేషన్ లో ఐదు సంవత్సరాలకు పైబడి విధులు నిర్వహిస్తున్న 143 మంది పోలీసు సిబ్బందికి ఈ రోజు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా %ఖూా% గారి ఆధ్వర్యంలో బదిలీలు చేశారు. ఈ బదిలీల్లో జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ నుండి ఎంత మంది వచ్చారు ఎన్ని ఖాళీలు ఉన్నాయని తెలుసుకొని వాటి ఆధారంగా బదిలీలు చేశారు. ఇందులో ఏఎస్ఐ లు 28 మంది, హెడ్ కానిస్టేబుల్లు 60 మంది, పోలీసులు 55 మంది ఉన్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఉద్యోగ జీవితంలో బదిలీలు అనేవి సాధారణం. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో



పనిచేయుట మనం సిద్దంగా ఉండాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ బదిలీల కొరకు హాజరైన పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి వ్యక్తిగత సమస్యలు, పిల్లల చదువులు, కుటుంబ సభ్యుల అనారోగ్య కారణాలు, స్పోజ్ కోటాకు ప్రాధాన్యత కల్పించి, గతం లో వారు పనిచేసిన స్టేషన్ లు కాకుండా, వివిధ పోలీసు స్టేషనుల్లో ఏర్పడిన ఖాళీల ఆధారంగా బదిలీలతో భర్తీ చేశారు.

బదిలల్లో ఎటువంటి సిఫార్సులకు తావులేకుండా,సొంత గ్రామం,మండలం మరియు ఇంతకు ముందు పనిచేసిన పోలీస్ స్టేషన్ సర్కిల్ కాకుండా వేరే సర్కిల్ లోని పోలీస్ స్టేషన్ లలో ఖాళీలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఆధారంగా చూపించి పోలీస్ స్టేషన్ ఎంచుకోవాలని,అనారోగ్యంతో బాధపడే వారి విజ్ఞప్తి మేరకు పోస్టింగ్ ఇవ్వడం జరిగింది.పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జిల్లా ఎస్పీ వ్యవహరించి బదిలీ చేశారని సిబ్బంది తమ సంతృప్తిని వ్యక్తపరిచారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పి అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు,డిఎస్పీ లు రామంజి నాయక్ ,శ్రీనివాసరెడ్డి, రవికుమార్,శ్రీనివాస్, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## నవంబరు 25న పిజిఆర్ఎస్ ద్వారా ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

### -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 23: ఈ నెల 25వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రీవియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రీవియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 25వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సాయుధ దళాల పతాక స్టిక్కర్లు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23: నంద్యాల జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో డిసెంబరు 7న సాయుధ దళాల పతాక దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని సాయుధ దళాల పతాక స్టిక్కర్స్ మరియు కార్ ఫ్లాగ్స్ లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా. పాల్గొన్న జిల్లా సైనిక సంక్షేమ అధికారి శ్రీమతి.ఎస్.ఆర్.రత్నా రూత్ ,ఈ సందర్భంగా గత సంవత్సరం 2023 - సాయుధ దళాల పతాక దినోత్సవానికి అధికంగా రూ.4,12,000/- విరాళాలు అందించిన నంద్యాల గుడ్ షెప్పర్డ్ స్కూలు ప్రిన్సిపల్ శ్రీమతి. ఎల్.జెస్సీ పాల్ తరపున శ్రీ ఐ.శామ్యూల్, కరెస్పాండెంట్ కి ప్రశంసా పత్రం అందజేసిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

## 108 అంబులెన్స్ వ్యవస్థను నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలి

### -108 ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23: రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 108 సంబులెన్స్ సర్వీస్ లోని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం నంద్యాల పట్టణంలోని భగత్ సింగ్ గ్రంధాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి 108 కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేషయ్య జీవన్ అధ్యక్షత వహించగా టిఐటియు జిల్లా ప్రెసిడెంట్ వి యేసురత్నం సిఐటియు జిల్లా కార్యదర్శి వి, బాల వెంకట్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం 108 అంబులెన్స్ సర్వీసుల్లో పని చేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని గత కొన్ని రోజులుగా శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ సంబంధిత యాజమాన్యం కానీ ప్రభుత్వం కానీ సమస్య పరిష్కరించకపోవడంతో తప్పని పరిస్థితిలో ఈ నెల 26వ తేదీన నిర్వహిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని అందుకోసం ఈ జిల్లాలోని ప్రజానీకం ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలు 108 అంబులెన్స్ సర్వీస్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు మద్దతు ఇవ్వాలని కోరారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించే 108 అంబులెన్స్ వ్యవస్థను నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని మరియు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని 108 వ్యవస్థలో రోజుకు 3 షిప్స్ లలో ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని 108 సర్వీస్ లలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వ నియామకాల్లో వెయిటేజ్ మార్కులు అందించాలని వైద్య ఆరోగ్యశాఖలో ఈఎంటి పోస్టుల నియామకాల్లో 108 లో పనిచేస్తున్న ఈఎంటి లను నియమించాలని గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమలుపరిచిన జీవో నెంబర్ ఎంఎస్ 49 లు అనుసరించి నెలకు 4000 రూపాయలు చెల్లింపును తిరిగి పునరుద్ధరించాలని సహజ ప్రమాద మరణం పొందిన ఉద్యోగ కుటుంబాలకు 20 లక్షల రూపాయలు చెల్లించాలని 108 వాహనాలకు శాశ్వతంగా భవనాలు ఏర్పాటు చేయాలని ప్రస్తుతం నిర్వహించిన సమస్త నుండి ఉద్యోగులకు రావలసిన బకాయిలను పూర్తిగా చెల్లించే బాధ్యత ప్రభుత్వమే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు పై సమస్యలు న్యాయమైన సమస్యలు అని ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 108 ఉద్యోగులకు హామీ ఇచ్చిందని హామీని నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో 108 కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు దినేష్ ప్రవీణ్ వెంకటేశ్వర్ రెడ్డి హుస్సేన్ వలి జుబేర్ తో పాటు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో పవన్ కళ్యాణ్ ఎఫెక్ట్.!

**-మహారాష్ట్రలో పనిచేసిన పవన మంత్రం.**
**-ఇరిగెల రాంపుల్లా రెడ్డి ఆళ్లగడ్డ జనసేన పార్టీ ఇంచార్జ్.**



ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ నవంబర్ 23: మహారాష్ట్రలో ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి పర్యటన ఈ విజయంలో కీలకపాత్ర పోషించారని ప్రధానమంత్రి తనపై పెట్టిన బాధ్యతను శక్తి వంచన లేకుండా పవన్ కళ్యాణ్ నెరవేర్చారని ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ ఇరిగెల రాంపుల్లా రెడ్డి గారు అన్నారు. దేశంలో ఎన్ డి ఏ కూటమిని ప్రజలు ఆదరిస్తున్నారని ఇది ఒక ఉదాహరణ మాత్రమే అని ఎన్ డి ఏ పక్షంలో జనసేన పార్టీ రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషించనుందని తెలిపారు. రాష్ట్రంలో కూడా జనసేన పార్టీని బలోపేతం చేసే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నారని అలాగే ముఖ్యంగా ఆళ్లగడ్డ తాలూకాలో జనసేన పార్టీని ఒక బలమైన శక్తిగా తయారు చేస్తామని తెలిపారు. ఇప్పటికే తాలూకాలో 5200 పార్టీ సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందని అన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క జన సైనికులు వీర మహిళల మీద ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తాలూకా అధికార ప్రతినిధి శ్రీ ఇరిగెల సూర్య నారాయణ రెడ్డి గారు, మిద్దె రాంపుల్లయ్య, తాలూకా ఎస్సి నాయకులు డాలు రత్నమయ్య, సజ్జల నాగేంద్ర, టౌన్ ఇంచార్జ్ ఎమ్మెస్ మహబూబ్ హుస్సేన్ , షేక్ ఖాదర్ బాషా, చంద్రారెడ్డి ,రాంపల్లె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.



ఆంధ్ర ప్రగతి నవంబర్ 23: మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు కె.పెద్ద ఎల్లయ్య,ఎ.కుల్లాయప్ప డిమాండ్ చేశారు.ఈ మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు శనివారం మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ ని వారి ఛాంబర్ లో కలిసి కార్మికుల సమస్యలపై చర్చించారు.సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు గత ప్రభుత్వ హయాంలో కార్మికులు చేసిన 16 రోజుల రాష్ట్ర వ్యాప్త సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కుదిరిన ఒప్పందాలకు వెంటనే జీవోలు విడుదల చేయాలని అందులో భాగంగా ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్ సెమీ స్కిల్డ్ వేతనాలను చెల్లించాలని అర్హత కలిగిన వాహన డ్రైవర్లకు రూ.24-500 రూపాయల వేతనం ఇవ్వాలని,సంక్రాంతి కానుక వేయి రూపాయలు ఇవ్వాలని,మరణించిన కార్మికుల కుటుంబాలకు 2,00,000 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని,పిఎఫ్ ఈఎస్ఐ సమస్యలు పరిష్కరించి పకడ్బందీగా అమలు చేయాలని,అదే విధంగా మరణించిన కార్మికుల స్థానంలో మరియు రిటైర్మెంట్ అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను వెంటనే విధులలోకి తీసుకొని వారి కుటుంబాలకు న్యాయం చేయాలని వారు కోరారు.రోజు రోజుకు పట్టణ విస్తీర్ణం పెరుగుతున్నదని అయితే దానికి అనుగుణంగా కార్మికుల సంఖ్య మాత్రం పెరగడం లేదని ఉన్న కార్మికులతోనే పనులు చేయించడంతో కార్మికులు శ్రమ దోపిడీకి గురి అవుతున్నారని ఇప్పటికైనా కార్మికుల సంఖ్యను పెంచి శ్రమ దోపిడీని అరికట్టాలని సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు గోవిందు,చాపల రామాంజి, వెంకటలక్ష్మి, మా దక్క, రంగనాయకులమ్మ, పద్మావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23:
వాలంటీర్ల అందరిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలి కూటమి ప్రభుత్వం ఇచ్చిన 10000 రూపాయల వేతనం హామీని నిలబెట్టుకోవాలి మంత్రి అసెంబ్లీలో చేసిన ప్రకటనను ఉపసంహరించుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం డిఆర్ఓ రాము నాయక్ గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. ఏసురత్నం, సిఐటియు జిల్లా కార్యదర్శులు లక్ష్మణ్ , బాల వెంకట్, సిఐటియు జిల్లా నాయకులు మధు శేఖర్ లతోపాటు వాలంటీర్లు సుధాకర్ ,భాగ్యలక్ష్మి స్వరాజ్యలక్ష్మి , లతోపాటు మరో 30 మంది వాలంటీర్లు నిరసనలో పాల్గొనడం జరిగింది.అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం సిఐటియు జిల్లా కార్యదర్శులు డి లక్ష్మణ్ వెన్న బాల వెంకట్ లు మాట్లాడుతూ గ్రామ, వార్డువాలంటీర్స్ ఉపాధినికాపాడాలని కోరుతున్నాము, బకాయివేతనాలు చెల్లించాలని, 10వేల వేతనహామీ నెరవేర్చాలని, వాలంటీర్ల విధివిధానాలు



ప్రకటించాలని, బలవంతంగా రాజీనామా చేయించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.
డిగ్రీ చదివిన వారు కూడా వాలంటీర్లుగా రాష్ట్రంలో పనిచేస్తున్నారు. కేవలం 5 వేలగౌరవ వేతనానికి 5 ఏళ్ళుగా పనిచెయ్యడానికి లక్షలాది మంది సిద్ధపడ్డారంటే నిరుద్యోగసమస్య ఏస్థాయిలో ఉన్నదో ప్రభుత్వం అర్థంచేసుకోవాలని కోరుతున్నాము. గత ప్రభుత్వం వాలంటీర్లకు వేతనాలు పెంచకుండా పెంచుతామనే భ్రమలలోనే చాకిరీ చేయించింది. ప్రస్తుత ప్రభుత్వం వాలంటీర్లకు 10 వేల వేతనం చెల్లిస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చినహామీ నెరవేర్చాలని, బకాయివేతనాలు చెల్లించి వాలంటీర్స్ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం వాలంటీర్స్ కు ప్రశంసలు, అవార్డులు, రివార్డులే తప్ప కనీస వేతనాలు, పనిగంటలు, పని భద్రత, విధివిధానాలు లేకుండా చాకిరీ చేయించింది. సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు చెల్లించాలని అనేక సందర్భాలలో ప్రభుత్వాన్ని కోరిన పట్టించుకోలేదు.
2024 సార్వత్రిక ఎన్నికల ముందు వైఎస్సార్సిపికి చెందిన స్థానికనాయకులు వాలంటీరీ మీద తీవ్రమైన ఒత్తిడి చేసి బలవంతంగా రాజీనామాలు చేయించారు. కొద్దిమంది ఇష్టపూర్వకంగా రాజీనామాలు చేసినప్పటికీ మెజారిటీ వాలంటీర్స్ భయంతో రాజకీయ ఒత్తిడిని భరించలేక రాజీనామాచేశారు, వాలంటీర్స్ ఆదాయంపైనే ఆధారపడిన కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. వాలంటీర్స్ పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యను పరిశీలించి పరిష్కరించాలని కోరారు.

# ఘనంగా అక్కినేని నాగచైతన్య పుట్టినరోజు వేడుకలు





ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23: నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు అక్కినేని ఫ్యామిలీ కన్వీనర్ ఎన్ కే ఇక్బాల్ ఆధ్వర్యంలో ఘనంగా అక్కినేని నాగచైతన్య పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ అక్కినేని నాగచైతన్య వారి ఫ్యామిలీ సినిమా లోనే కాక రియల్ గా కూడా చాలా మంచి కార్యక్రమాలు నిరుపేదలను ఆదుకోవడం , పేదవారికి ఆపరేషన్లు చేపించడం లాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నారని కావున దేవుని ఆశీస్సులు నాగచైతన్య పై మరియు వారి కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని అలాగే అక్కినేని నాగచైతన్య గారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ సోహెల్ , అల్తాఫ్ , సిరజ్ మోహిన్ , ఉదయ్ , బాలు, డాక్టర్ ప్రశాంత్ , సాయి, పాల్ మధు , జావిద్ , దేరెడ్డి శివ నాగిరెడ్డి , రైతు నగరం గోపాలరావు , బ్లడ్ సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# వేగా జ్యువెలర్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 23:
నంద్యాల పట్టణంలోని సూరజ్ గ్రాండ్ హోటల్ నందు ఏర్పాటుచేసిన వేగా జ్యువెలర్స్ ఎగ్జిబిషన్ మేనేజర్ బాలు ఆహ్వానం మేరకు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా పాల్గొని వేగా జ్యువెలర్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో వెడ్డింగ్ జువెలరీ ఎగ్జిబిషన్ కం సేల్ జరుగుతుందని నంద్యాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈనెల 23 , 24 నంద్యాల సూరజ్ గ్రాండ్ హోటల్ నందు ఈ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ ఎగ్జిబిషన్ లో జూలరి కొన్న వారికి గోల్డ్ కాయిన్ విన్ అయ్యే అవకాశం కూడా ఉందని తెలిపారు కావున నంద్యాల మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు కౌన్సిలర్ నాగార్జున, కామిని మల్లికార్జున , ఇసుక చాంద్, కాజా, భాస్కర్, వేద సాయి, మహబూబ్ బాషా, సుధాకర్, అలీ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఆదానితో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవాలి.

**- సిపిఎం డిమాండ్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23:
అవినీతి గౌతమ్ అదాని ని అరెస్టు చేయాలని, కూటమి ప్రభుత్వం ఆదానితో చేసుకున్న ఒప్పందాలను రద్దుచేయాలని, ప్రభుత్వం అదానికి ఇచ్చిన భూములను వెంటనే వెనక్కి తీసుకోవాలని, ప్రజల సంపదను కాపాడాలని కోరుతూ నంద్యాల పట్టణంలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గాంధీతో సెంటర్లో నిరసన తెలియజేయడం జరిగింది కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తోట.మద్దులు, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం,సభ్యులు శివ, జైలాన్ లతోపాటు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# హెచ్.ఎం రామచంద్రారెడ్డి పై విచారణ చేపట్టాలి. -బిటిఎఫ్

ఆంధ్ర ప్రగతి కర్నూలు నవంబర్ 23:
నంద్యాల జిల్లా, కోవెలకుంట్ల మండలం రేవనూరు హైస్కూల్ లో పనిచేయుచున్న బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు మరియు హిందీ టీచర్ కె. సతీష్ కుమార్ పై కొందరి నుండి అడ్రస్ లేని పిర్యాదు స్వీకరించి, ప్రభుత్వ నియమ నిభందనలకు వ్యతిరేకంగా, కక్ష్యపూరితంగా, ఉద్దేశ్యపూర్వకంగా, ఎలాంటి విచారణ చేయకుండానే



చేసినట్లు తప్పుడు రికార్డు సృష్టించి అక్రమంగా "సమాచార హక్కు చట్టం- 2005ను దుర్వినియోగం చేశారంటూ" 30.08.2022న సస్పెండ్ చేయుటకు కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డి కి హెచ్.ఎం రామచంద్రా రెడ్డి సహకరించారని తెలిపారు. అంతేకాకుండా నిభందనలకు వ్యతిరేకంగా, కక్ష్యపూరితంగా, ఉద్దేశ్యపూర్వకంగా పాఠశాల రికార్డ్స్ మార్పిడి మరియు టాంపరింగ్ చేసి 05.11.2022 నుండి ఎస్.సి కులస్తుడైన హిందీ టీచర్ కె. సతీష్ కుమార్ సస్పెన్షన్ అలవెన్స్ నిలిపివేసి, హెచ్.ఎం రామచంద్రా రెడ్డి తన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ముడియం సుధాకర్ రెడ్డికి నెలసరి జీతాల చెల్లించడం జరిగిందని తెలిపారు. కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ జిఒ 189, తేది : 20.04.1999 ఉల్లంఘించి నియమ నిభందనలకు వ్యతిరేకంగా సస్పెన్షన్ కాబడిన కె. సతీష్ కుమార్ స్థానంలో మరో హిందీ టీచర్ ముడియం సుధాకర్ రెడ్డిని అక్రమంగా చేర్చుకొని, కె. సతీష్ కుమార్ సస్పెన్షన్ అలవెన్సు నిలిపివేసి వేధించడమే కాకుండా, చేసిన తప్పులను కప్పిపుచ్చుకొనుటకు అక్రమంగా పాత తేదీలతో 29.11.2022న కొకర్చేడు హైస్కూల్, హాలహర్వి మండలం కర్నూలు జిల్లాలో పోస్టింగ్ ఆర్డర్స్ సృష్టించి 05.11.2022 నుండి సస్పెన్షన్ అలవెన్సు నిలిపి, తదుపరి జీతభత్యాలు నిలిపివేయడం జరిగిందని, ఈ అంశాలన్నిటిపై గౌరవ ఆర్జేడి, కడప వారికి పిర్యాదు చేయగా, స్పందించిన ఆర్జేడీ కడప వారు విచారణాధికారిని నియమించినట్లు తెలిపారు. గౌరవ ఆర్జేడి, కడప వారి ఉత్తర్వుల మేరకు తక్షణమే విచారణ చేపట్టాలని కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారిణి, శ్రీ శామ్యూల్ పాల్ కి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

# జూపాడు బంగ్లా 'సెకీ' తో ఒప్పందంపై సిబిఐచే విచారణ జరిపించాలి.!

**-అలగనూరు రిజర్వాయర్ , 98జిఓ పై అసెంబ్లీ లో లేవనెత్తిన ఎమ్మెల్యే కి అభినందనలు.**
**-సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు.**

**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు నవంబర్ 23:**
విద్యుత్ కొనుగోలు ఒప్పందాల లలో భాగంగా ఆంధ్ర ప్రజల మనోభావాలను జగన్ తాకట్టు పెట్టారని 1750 కోట్ల లంచాలకు పాల్పడం సిగ్గుచేటైన విషయమని ఆదానితో జగన్ చేసుకున్న ఒప్పందాలు అన్నింటి పై సిబిఐ చే విచారణ జరిపించాలని అనేక సంవత్సరాలనుండి పెండింగ్ సమస్యలు 98జిఓ ఉద్యోగాలు,అలగనూరు రిజర్వాయర్ మరమ్మత్ పట్టణ,త్రాగునిరు విషయం పై ఎమ్మెల్యే అసెంబ్లీ లో మాట్లాడటం మంచిదని అభినందిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు అన్నారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జిల్లా నాయకులు ఎం. రమేష్ బాబు లతో కలిసి మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ ఆంధ్ర రాష్ట్రాన్ని ఆ దానికి తాకట్టు పెట్టే విధంగా ప్రజల మనోభావాలను



పట్టించుకోకుండా 1750 కోట్ల లంచానికి పాల్పడటం సిగ్గు చెటైనదని అన్నారు.. ఆధాని అక్రమ వ్యాపార పద్ధతుల మీద లంచాలు ముట్ట చెప్పడం మీద మోదితో ఆయనకున్న సన్నిహిత్యం మీద అనేక ఆరోపణలు వచ్చాయని అయినా మోడీ సర్కార్ చలించలేదన్నారు..వైసీపీ ప్రభుత్వ హాయంలో ఆదాని కంపెనీలతో జరిగిన అన్ని ఒప్పందాలను రద్దు చేయాలని,అవినీతి ఆదాని వ్యవహారంపై హైకోర్టులో సెట్టింగ్ జడ్జి చే విచారణ జరిపించి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాల్లో విద్యుత్ ఒప్పందాల్లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ముందు నుంచి సిపిఐ ఆరోపిస్తుందని అయినా ఈ వ్యవహారంపై పట్టించుకోవడం లేదన్నారు. ఈ అవినీతి వ్యవహారంపై అక్టోబర్ 24 న్యూ యార్క్ డిస్ట్రిక్ కోర్ట్ లో కేస్ నమోదు అయిందన్నారు. ఆ కేసులో ఆదాని పెద్ద ఎత్తున లంచాలు ముట్ట చెప్పినట్లు తేలిందని రాష్ట్రంలో ఆదానితో లాలుచబడి లొంగిపోయి రాష్ట్రంలోని పోర్టులు విద్యుత్తును ముట్టజెప్పిన మాజీ సీఎం జగన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అందులో ఉన్న ముఠాను అరెస్టు చేయాలని వారు కోరారు. ఏపీలో ఆదాని గ్రూప్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని వారి డిమాండ్ చేశారు. ఇంటి స్థలాలకై 30 వరకు దరఖాస్తు రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మూడు సెంట్ల సాధనకై నిర్మాణానికి 5 లక్షల ఇవ్వాలని కోరుతూ ఈ నెల 30 వరకు సచివాలయాలు తాసిల్దార్ కార్యాలయాల్లో అర్జీలు సమర్పిస్తున్నామన్నారు. సిద్దేశ్వరం, చాబోల్, బన్నూర్, దళిత, గిరిజనులకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. నందికొట్కూరు నియోజవర్గంలోని మిడుతూరు అలగనూరు రిజర్వాయర్ సమస్యపై నందికొట్కూరు పట్టణ త్రాగునీటి సమస్యపై అసెంబ్లీలో గలమెత్తిన నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య కి అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమం లో సీపీఐ నాయకులు మాగబుల్ బాషా, పుల్లన్న ఏపీ జిఎస్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సామర్థ్య నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రారంభం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 23:
శనివారం నంద్యాల జిల్లా కేంద్రంలోని తేదీన జిల్లా వనరుల కేంద్రం ఉప వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సరళమ్మ నంద్యాల వారి ఆధ్వర్యంలో నంద్యాల వ్యవసాయ సబ్ డివిజన్ క్షేత్ర సాయి సిబ్బందికి అనగా వి ఏ ఏ లు మరియు అన్ని మండలముల వ్యవసాయ అధికారులకు నైపుణ్య సామర్థ్య పెంపు శిక్షణ కార్యక్రమము నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వై.వి. మురళీకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అమలు పరుస్తున్న వివిధ పథకాలను వివరించి పథకాలన్నీ క్షేత్ర సాయి సిబ్బంది రైతులకు చేరవేయాలని అదేవిధంగా రైతులు సాగు చేస్తున్న పంటలకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు తెలియజేసి నాణ్యమైన అధిక దిగుబడి సాధించుటకు కృషి



చేయాలని తెలిపారు అదేవిధంగా రైతులకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని సూచించారు.
అదేవిధంగా రబీలో సాగు చేసిన శెనగ వరి, జొన్న, మినుము పంటలకు రైతులచే పంటల బీమా చేయించాలని తెలియచేసారు. నంద్యాల సహాయ వ్యవసాయ సంచాలకులు, నంద్యాల వారు రాజా శేఖర్ మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అందుతున్న వివిధ వ్యవసాయ పథకాల గురించి వివరించారు. అదేవిధంగా రబీలో సాగు చేసిన వివిధ పంటలకు ఈ పంట అప్లికేషన్ ద్వారా పంట నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, నంద్యాల అసోసియేట్ డైరెక్టర్ జాన్సన్ మాట్లాడుతూ గ్రామ స్థాయి సిబ్బంది అంతా వివిధ పంటలలో అవలంబిస్తున్న ఆదునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు చే అందుకు కావల్సిన నైపుణ్య సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని తెలియచేసారు. అదే విధంగా శాస్త్రవేత్త గాయత్రి గారు వరి పంటలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు.
ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు ప్రసాద రావు , హేమ సుందర్ రెడ్డి, జయప్రకాష్ రెడ్డి, సుబ్బ రెడ్డి, నాగేశ్వర రెడ్డి, స్వాతి పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలకు అన్ని రకాలుగా అండగా నిలుస్తాం.

**-బీసీ ఇందిరమ్మ.**

ఆంధ్ర ప్రగతి బనగానపల్లె నవంబర్ 23:
బనగానపల్లెలో రెడ్ క్రాస్ మరియు కాత్యాయని మెడికల్స్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవంతమైన ఎంఎంఆర్ ఉచిత టీకా శిబిరంముఖ్య అతిథిగా రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరమ్మ హాజరై ప్రారంభించారు. బనగానపల్లె పట్టణ కేంద్రంలో పోలీస్ స్టేషన్ ముందు గల కాత్యాయని మెడికల్ స్టోర్ ఆవరణము నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బనగానపల్లె సబ్ బ్రాంచ్ కాత్యాయిని మెడికల్ అండ్ సర్జికల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ఎం ఎం ఆర్ టీకాశిబిరం విజయవంతమైందని రెడ్ క్రాస్ మండల కన్వీనర్ సైపుల్లా తెలిపారు. ఈ శిబిరాన్ని గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి శ్రీమతి బీసీ ఇందిరమ్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించగా, సీనియర్ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ సిఎన్. ఆనంద్ పర్యవేక్షకులుగా వ్యవహరించారని, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ కాత్యాయని మెడికల్స్ అధినేత మారుతి కుమార్, పట్టణ



సీఐ ప్రవీణ్ కుమార్, రూరల్ సిఐ మంజునాథ్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, పేరుసోమల నాగరాజు తదితరులు విశిష్ట అతిధులు గా హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఇందిరమ్మ మాట్లాడుతూ దాదాపు 650 రూపాయలు విలువైన ఎంఎంఆర్ టీ కాను బనగానపల్లె ప్రాంత ప్రజలకు ఉచితంగా అందజేసిన కాత్యాయని మెడికల్ అధినేత మారుతి కుమార్ ను అభినందించారు. అలాగే ఎన్నో విశిష్ట సేవా కార్యక్రమాలకు కృషి చేస్తున్న జిల్లా రెడ్ క్రాస్ సంస్థ సేవలను కొనియాడారు. బనగానపల్లె నియోజకవర్గం పరిధిలో రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను విస్తృత పరుస్తామని, అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు. ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ సీఎన్ ఆనంద్ గారు మాట్లాడుతూ ప్రతి శనివారం ఉదయం 9 నుంచి 1:00 వరకు బనగానపల్లెలో కాత్యాయని మెడికల్స్ లో అందుబాటులో ఉంటానని, అలాగే జబ్బులు రాకుండా పిల్లల పట్ల తల్లిదండ్రులు ఏఏ జాగ్రత్తలు తీసుకోవాలి. తొమ్మిది నెలల వయసు నుండి 14 సంవత్సరాల వయస్సు వరకు ప్రతి ఒక్కరూ ఎమ్ ఎమ్ ఆర్ టీక వేయించుకోవడం మంచిదని, ఎంఎంఆర్ టీకా వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయి, ముఖ్యంగా బాలికలకు ఏ విధంగా ఉపయోగపడుతుంది అనే అన్ని విషయాలను వివరించారు.రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి సేవలకు ప్రతిరూపమైన బీసీ కుటుంబ సభ్యుల సహకారంతో నియోజకవర్గంలో రెడ్ క్రాస్ సేవలను విస్తరిస్తామని ఇందిరమ్మ బనగానపల్లె పట్టణంలో ప్లాస్టిక్ నిర్మూలనకు ఎంతో కృషి చేస్తున్నారని ఆ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ను కూడా భాగస్వామ్యం చేస్తామని తెలిపారు.
ఇంకా ఈ కార్యక్రమంలో బనగానపల్లె రెడ్ క్రాస్ సభ్యులు సత్యనారాయణ, హనుమంతు, అమీర్ భాష, నాగప్ప, శ్రీధర్, సుబ్బన్న, బలరాముడు, బాల మద్దయ్య, పరమేశ్వరుడు, సుధాకర్, వెంకటేశ్వర్లు, వీరేష్, నాగేష్, రాజేష్, ఖలీల్, రఘు తదితరులు పాల్గొన్నారు.